## 9

# మతం అనేది నీకేం చేసింది?

## 2 కొరింథీయులకు 6:4-10; 11:16-33

"వారు క్రీస్తు పరిచారకులా? ... నేనును మరెక్కువగా; ..." (11:23).

అమెరికా మత అనుభవాన్ని "కాఫీ హోటల్" విధానమైన మతం అని వర్ణించారు. కేవలం ఒక మతప్రచార ప్రభావం ఉన్న దేశాల్లా గాక విశ్వాసానికి లెక్కలేనన్ని మౌలిక విధానాలను అవలంభిస్తున్న దేశమది. ఈలాంటి అనేక "అర్పణలను" మనం మంచి లాభాలకోసం ఎదురు చూసే వినియోగ దారులంగా వుంటున్నాం. మంచి ఖాతాదారులవలె బాగా తిరిగి తిరిగి బేరాలు చేసే రీతిగా మనం కూడ మనకిష్టమైన సేవకోసం వెదకినట్లున్నాం. ప్రసారమాధ్యమం వారు అందిస్తున్న రకరకాల ప్రచార వాఙ్మయాన్ని మనం చూస్తూ మన నిర్ణయాలు మనం చేస్తుంటాం. ఒకవేళ గనుక మనం సంతృప్తి చెందనట్లయితే, మనం ఉత్పత్తులను మార్చుకోడానికి ఎప్పుడూ వీలుంటుంది.

ఈ ఉత్పత్తులన్నింటిని గూర్చి మనం వేయవలసిన ప్రశ్న సులువైంది: "దీనివల్ల నాకు వచ్చే లాభమేంటి?" "ఈ వెలకు తగ్గ ఫలితాలుంటాయా?" ఈ రోజున ఈలాంటి ప్రశ్నలు అనేకులు అడుగుచున్నారు, అనేక సంఘాలు అడుగుతున్నాయి. ఈ ప్రశ్నలు చివరకు సంఘాలు సంఘ కాపరులు తమ, తమ, చందాలు ఎంత హెచ్చుగా వున్నాయో అంటూ గొప్పలు చెప్పుకొడానికి పురికొల్పుతున్నాయి. పైపై మెరుగులు చూచి తృప్తిపడే వారికి అలాంటి వాటినే కొన్ని సంఘాలు అందిస్తున్నాయి. ఇంకా కొన్ని చోట్ల "మనశ్శాంతిని" వెలబెట్టి కొన్నంతగా పరిస్థితులున్నాయి. కొంతమంది ఆత్మ శక్తిని అందించినట్లుగా అందిస్తున్నాయి. ఇక ఆయా సంఘాలు, నాయకులు ఏంచేస్తున్నారంటే బాగా ఆకర్షణీయంగా ఉండే మతాన్ని ప్రజలకందించడానికి మార్కెట్ రీతులను కూడా పరిశోధిస్తున్నారు.

ఈ విధంగా ఫలాని దానివల్ల "మనకే లాభంవస్తుంది"? అనే దృక్పథంలో మన విశ్వాసాన్ని మలుచుకోవడం చాలా తప్పు. విశ్వాసం ద్వారా మనం ఏ లాభాలు పొందగలమో అన్న అవగాహన ఎంతో చెడ్డది. విశ్వాసం ద్వారా మనం ఏం పొందబోవు చున్నామో క్రొత్త నిబంధన తెల్పుతునే ఉంది. శాంతి సమాధానాలను, నిరీక్షణ, ఆనందం, ఆహ్లాదం, ఆత్మీయ శక్తి సామర్థ్యాలను కూడ తప్పక మనకు అందిస్తుంది. ఐతే మనం "ఏది మనకు ఏమేమి అందిస్తుంది," అంటూ చుట్టూ తిరగడం చాలా అపాయకరం. కొరింథీ సంఘంలో పౌలుకున్న అనుభవం "బేరగాళ్ళ" లాగ పరిచర్యను చేయడం ఎంతో ప్రమాదకరమని మనకు గుర్తు చేస్తుంది.

# వెర్రి వాళ్ళకు ఒక ఆట
# (11:16-22)

కొరింథీ సంఘస్తులు రెండు విధాల మతాలలో ఒకదానిని ఎన్నుకోవలసిన వినియోగదార్లవలె ఉంటారు. "శ్రేష్ఠులైన అపొస్తులులు" (11:5) అంటూ పౌలు క్రైస్తవ పరిచర్యను గురించి ఒక ప్రత్యేకమైన వివరణ యిస్తున్నాడు. ఇక్కడ "శ్రేష్ఠులైన అపొస్తలులు" అంటూ పౌలు యిస్తున్న వివరణ ఏదో ఒక ప్రత్యేకమైన ఆసక్తి కరమైనదాన్ని అందిస్తుంది అని ఎదురు చూడవచ్చు (పోల్చు 10:10). వారి జీవితాల్లో దేవుని శక్తిని బహిరంగంగా అనుభవిస్తూ అవతల వాళ్ళను ఆకట్టుకునేటంతగా అనర్గళంగా ప్రకటించగల వక్తలు వాళ్ళు, వాళ్ళు సాధించిన విషయాలను యింతింత చేసి అతిశయపడుతూ గొప్పలు చెప్పుకొంటూ తిరిగే పరిచర్య వాళ్ళది. 10వ అధ్యాయం నుండి 13వ అధ్యాయం వరకు వారి అతిశయం గురించిన వివరణ ఉంది. ఈ "అతిశయం" అనే మాట నామవాచకంగా గాని క్రియా రూపకంగా గాని మొత్తం 19 సార్లు ఈ అధ్యాయాల్లో వాడబడియున్నది. ఈ "శ్రేష్ఠులైన అపొస్తలులు" అంటూ పిలువబడినవారు వారి ఆత్మీయ శక్తి సామర్థ్యాల గురించి అతిశయపడుతున్నారు (పోల్చు 11:18, 22).

ఈ అతిశయాన్ని పౌలు గట్టిగా ఎదుర్కొడానికి పురికొల్పింది, ఈ "శ్రేష్ఠులనబడిన అపొస్తలులు" బహుశా వారికి కలిగిన "ప్రభువు దర్శనములను గూర్చియు ప్రత్యక్షతలను గూర్చియు" అతిశయపడియుండవచ్చు (12:1), వీటిని వారికున్న ఆత్మీయ శక్తికి సూచనగా కనపరచియుండవచ్చు. ఇతడు బలహీనుడు, ఒక పట్టణమునుండి మరొక పట్ట ణానికి తిరుగుతూ అందరి చేత హింసించబడి ఎగతాళికి గురవుతున్నాడు అని పౌలును విమర్శిస్తున్నారు. అతనెక్కడికెళ్ళినా అక్కడ మరో క్రొత్త అపజయాన్ని ఎదుర్కొంటున్నాడు. ఎప్పుడు బంధించబడుచున్నాడు, కొట్టబడుచున్నాడు, చివరకు పట్టణాల్లోనుంచి వెళ్ళగొట్ట బడుచున్నాడు. ఈ విషయాలను బట్టి చూస్తే పౌలు అసమర్థుడనబడుచున్నాడు, కానీ ఒక శ్రేష్ఠమైన పనికోసమే (పోల్చు 2:16). అతను బలహీనత అపజయాన్ని చరిత్ర పుటల్లోకి ఎక్కించాడు.

ఇలాంటి నిందాపనిందలు మనమైతే ఎలా ఎదుర్కొనగలం? మన పరిచర్య పట్ల యిలాంటి విమర్శలు పట్టించుకోపోతే సరి అని మనం అనుకోవచ్చు. అయితే, పౌలు మాత్రం ఈ విమర్శలను పట్టించుకోనట్లు ఉండలేదు, పౌలు ఆ విమర్శలను పట్టించుకోకుండ ఉండకూడదు అనుకున్నందుకు మనకెంతో సంతోషంగా వుంది. ఆ విమర్శలకు అపనిందలను ప్రతిఘటిస్తూ గట్టిగా యిచ్చిన జవాబు క్రొత్త నిబంధనలో క్రైస్తవుని "చిహ్నాలు" అన్న అంశం ద్వారా లోతైన సందేశాన్ని అందిస్తుంది. ఈ అతిశయ కారణాలను తన సేవకు వర్తింపజేస్తు తన్ను తాను సమర్థించుకుంటున్నాడు. పౌలు 6:4లో, ఆ చిహ్నాల జాబితాను వ్రాస్తూ "తన్నుతాను సమర్థించుకుంటున్నాడు." 11:16-18లో ఇప్పుడు నేను అతిశయిస్తున్నాను అంటున్నాడు. ఇంకా ముందుకు 11:22-33లో తన సేవకు సంబంధించిన చిహ్నాలను మరొక్కసారి సమర్పిస్తున్నాడు.

క్రీస్తు సేవకులముగా మన "చిహ్నాలను" సూచిస్తూ అతిశయించడమనేదేమంత సబబైన విషయం కాదు అనడంలో ఎలాంటి సందేహంలేదు. 2 కొరింథీ పత్రిక పౌలు తన్నుతాను ఈ విషయంలో సమర్థించుకోడానికి ఎప్పుడూ పూనుకోలేదు. వాస్తవానికి అతడు ఎప్పుడూ

యిలాంటి విషయాలను చర్చించడానికి యిష్టపడలేదు కూడ. ఈలాంటి సంభాషణ చేయడం కేవలం "అవివేకం" అంటున్నాడు, అలా చేస్తే వెఱ్ఱివెంగళ రాయుళ్ళతో కలిసి ఆడుకున్నంత వృథా విషయమంటున్నాడు (11:1). "నేను చెప్పుచున్నది ప్రభువు మాట ప్రకారము చెప్పుట లేదు గాని ఇట్లు అతిశయపడుటకు ఆధారము కలిగి అవివేకివలె చెప్పుచున్నాను" (11:17). ఒకడు తను సాధించిన విషయాల గురించి అతిశయిస్తూ గొప్పలు చెప్పుకోవడమంత శుద్ధ అవివేకం మరేదీ లేదు, పౌలు మాటల్లోనయితే అలాంటిది కేవలం అవివేకులకు చెందిందేనంటున్నాడు.

ఈలాంటి అతిశయాలు పొగడ్తలు యిష్టం లేని పౌలు మరి ఎందుకు అతిశయపడవలసి వచ్చింది? "నేనవివేకినైతిని, మీరే నన్ను బలవంతము చేసితిరి" అంటున్నాడు (12:11). గతంలో ఎంతో కాలంగా ఈ కొరింథీయులు అవివేకుల మాటలకు బోల్తాపడేవారు. అంచేత ఏదో ఏదో తన్నుతాను సమర్థించుకోడానికంటూ పౌలు అతిశయపడ మొదలు పెట్టలేదుగాని ఈ కొరింథీయులు ఒట్టొట్టి మాటలకు యిట్టే కొట్టుకొనిపోయే స్వభావం గలవారు కాబట్టి ఇంకా కొంచెం చురక వేసినట్టు వ్యంగ్యంగా యిలా అంటున్నాడు, "ఒకడు మిమ్మును దాస్యమునకు లోపరచినను, ఒకడు మిమ్ము మ్రింగివేసినను, ఒకడు మిమ్ము వశపరచుకొనినను, ఒకడు తన్ను గొప్ప చేసికొనినను, ఒకడు ముఖముమీద మిమ్మును కొట్టినను మీరు సహించుచున్నారు" (11:20). క్రీస్తుకు ఎవరు నిజమైన సేవకులో ఎవరు అబద్ధ బోధకులో అనే విషయం వారు గుర్తించగలిగే పరిణతగల వారైయుంటే పౌలు అతిశయపడే వీలుండేదికాదు, సేవా పరిచర్యపట్ల వారు సరైన అవగాహన కల్గియుండలేదు, కాబట్టి పౌలు అతిశయపడ్డానికి వత్తిడి చేయబడ్డాడు. ఈ సంఘం ఎలా తయారయిందంటే "అవివేకుల్ని సంతోషంతో సమర్థించే" సంఘంగా తయారయింది.

కొరింథీ సంఘంతో పౌలు చేసిన సంభాషణ సమకాలిక సంఘాల జీవితాల్లో కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు దారి తీస్తుంది, మనంకూడ "కాఫీ హోటల్" మత వినియోగ మార్గముగా వున్నట్టుంటె ఈ కొరింథీ సంఘంలాంటి పరిస్థితుల్లోనే దిగజారి పోయివుండేవాళ్ళం, మనం మనలను తికమక చేసే పరిచర్యలను గురించి వింటున్నామంటే చివరకు పరిచర్యలో ఎక్కడ కలతకు గురై అందరూ చేసే పొగడ్తలు "అతిశయాలకు" తికమకపడతాం. మనం వేసుకోవలసిన ప్రశ్న ఏమంటే, "దేనితో నేను ఏకీభవించాలి"? అవివేకుల్లాంటి వారిచే ఈ కొరింథీ సంఘం ఆకర్షించబడుతుంది. కాబట్టి పౌలు కూడ వారికోసం కొంత అవివేకిగా మారదాం అంటూ మారి యుండవచ్చు. ఈనాడు సంఘాలు ఏవి మంచి పరిచర్యలో గుర్తించగలిగి యుండాలి గాని ఎప్పుడు వినియోగదారుల్లా మాత్రం వుండరాదు. కొన్ని సార్లు మనం కూడ కొరింథీ సంఘంలా తప్పుడు విధానాలకు అలవాటు పడియుండవచ్చు బహుశా బాహ్యంగా ఎక్కువ ఫలితాలను చూపిస్తూ వారిలో ఏలాంటి త్యాగ భావం కనిపించని సేవా కార్యక్రమాలను పరిచర్యలను చూచి బైటకు గొప్పగా వెలిగిపోయే పరిచర్యల వైపుకు మనం ఆకర్షితులమై యుండవచ్చు, ఎప్పుడు గొప్ప ఫలితాలను మాత్రమే లోకానికి కనబర్చు వారి వలలో ఒక పరిణతగల సంఘం ఎప్పటికీ లొంగిపోదు.

కొరింథీయులలో పౌలు చేస్తున్న సంభాషణ ద్వారా సమకాలిక సంఘ జీవితంలో ఇంకా యితర ప్రశ్నలు తలెత్తుత్తాయి, అతిశయపడడం మంచిదేనా? మన అతిశయానికిగల వాస్తవమేంటి? ఒకరకమైన అతిశయం అసలు పొందికలేనిది ఎందుచేతనంటె మనం

వ్యక్తిగతంగా సాధించిన వాటినే అది బయలుపరుస్తుంది. కాబట్టి, లెక్కలు వ్రాయడం రికార్డులు వ్రాసి సిద్ధంగావుంచడంలాంటి వాస్తవాలై యుండవచ్చు. మన సంఘం గురించిన గొప్పతనాన్ని చెప్పుకోడానికంటూ ఏదో మార్కులు సంపాదించుకోడానికి ప్రయత్నించడం అనేది సరైన విషయం కాదు.

అతిశయించడానికి మనమెంత అర్హులము? దీనికి పౌలు 11:23–33 మరియు 6:4–10 జవాబిస్తున్నాడు. అతిశయించడానికి పౌలుకున్న విషయాల జాబితా ద్వారా ప్రతి సంఘం మేలుపొందుతుంది, అందువల్ల పౌలు విషయాలకు మన విషయాలు జోడిస్తూ మనం కూడ ఏ విషయాలను బట్టి అతిశయించడానికి హక్కు కలిగియున్నామో చూచుకోవడం ఎంతైనా మంచిది.

## "వారు హెబ్రీయులా? నేనును హెబ్రీయుడనే" (11:22)

విమర్శించేవారు దేన్ని బట్టి తన్ను విమర్శిస్తున్నారు? వాటిని ఆధారం చేసుకుంటూ పౌలు తిరిగి జవాబిస్తున్నాడు. వారు హెబ్రీయులా? నేను హెబ్రీయుడనే. వారు ఇశ్రాయేలీయులా? నేనును ఇశ్రాయేలీయుడనే. వారు అబ్రహాము సంతానమా? నేనును అట్టివాడనే. ఇక్కడ "హెబ్రీయులని," "ఇశ్రాయేలీయులని," "అబ్రహాము సంతానం," అని పౌలు అంటున్నప్పుడు వాటి మధ్యనున్న తేడా ప్రత్యేక భావం గురించి మనకంతా అవగాహనలేదు, కానీ యిరు వర్గాల వారు తమకున్న స్వచ్ఛమైన యూదా ప్రతిష్ఠతగురించి అతిశయపడవచ్చు. పౌలు ఫిలిప్పీయులతో అన్నట్లుగా, కావలయునంటే నేను శరీరమును ఆస్పదము చేసికొనవచ్చును (3:4) అని అనవచ్చు. ఇలా చూచుకుంటూ వెళితే ఎవరైనా వారి జనాంగ ప్రతిష్ఠతను బట్టి అతిశయానికి ఎదురు అతిశయించవచ్చు.

పౌలు తనను విమర్శించినవారు అతిశయించే విషయాలనుబట్టి తాను అతిశయించాడు అన్నట్లు మొదట్లో మనకు అనిపించవచ్చు. ఎందుచేతనంటె తాను కూడ వారివలెనే యూదా మత ప్రతిష్ఠుడు కూడ. అయితే అంతటిలో ఈ విషయాన్ని ఆపేస్తున్నాడు, తర్వాతా 11:23–33లో ఆ అంశాన్ని ఆపివేస్తూ తాను మాత్రం కేవలం "క్రీస్తు దాసుడను" (11:23) అని కొన్ని రుజువులను యిస్తున్నాడు. బహుశా మత ప్రతిష్ఠతను ఆధారం చేసుకొని పౌలు అలా అతిశయించియుండవచ్చునేమో గాని తానైతే క్రీస్తుదాసుణ్ణి అన్న సంగతి మరచి పోవడంలేదు (12:1–10). "నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై" సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాడు (ఫిలిప్పీయులకు 3:8).

వాస్తవానికి, మనం కూడ మన గొప్ప విషయాలను బట్టి అతిశయిస్తాం. మన కుటుంబాలు మన పెద్దలు ఆయా సంఘాల్లో సమాజంలో వారివారి నాయకత్వం అందచేసిన ఘనమైన కార్యాల గురించి గొప్పలు చెప్పుకుంటూ అతిశయిస్తాం. అవి అంతగా మనం ప్రస్తావించనవసరం లేదు. ఇక్కడ పౌలు కూడ తనకున్న ప్రతిష్ఠతలను బట్టి అలా అతిశయపడగలడు. గాని, అలా అతిశయపడడం ప్రయోజనకరమైనది కాదని అనుకున్నాడు.

# క్రైస్తవుని చిహ్నాలు
# (11:23-33; 6:4-10)

2 కొరింథీయుల పత్రికలో రెండు వేరు వేరు విభాగాల్లో, పౌలు తాను క్రీస్తుకు శ్రేష్ఠమైన సేవకుడను అంటూ ప్రస్తావించాడు. తన జీవితంలోని వాస్తవాల జాబితా యిస్తున్నాడు. "మా పరిచర్య నిందింపబడకుండు నిమిత్తము ఏ విషయములోనైనను ..." (6:4). "వారు క్రీస్తు పరిచారకులా ... నేనును మరి ఎక్కువగా ..." (11:23) అని సమర్థించుకుంటున్నాడు. అందరూ తనను బలహీనుడు, అతని మాటలు కొరగానివి అని అంటుంటే పౌలు ఆ విమర్శలను ఎదుర్కొంటున్నాడు. ఏ విషయములోనైతే తన మీదకు విమర్శ జల్లు కురుస్తుందో ఆ విషయంలోనే పౌలు అతిశయించడం అనేది ప్రేక్షకులు ఖంగు తిన్నంత పనిచేస్తుంది, "బలహీనులమై" అనే మాటను పట్టుకొని తానెందుకు బలహీనుడుకాదో తెల్పుచున్నాడు (11:21) ఇప్పుడు తన బలహీనతలను చూపువాటిని అతిశయిస్తాడు (11:29, 30). 10వ అధ్యాయమునుండి 13వ అధ్యాయం వరకు "బలహీనత" అనే మాట కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది, అంటే బలహీనత కూడ క్రైస్తవునికి ఒక చిహ్నం అని చెప్పవచ్చు (పోల్చు 10:10; 12:5, 9, 10; 13:4, 9). తనకై తాను శక్తిలేని వాడు క్రైస్తవుడనబడతాడు.

పౌలు తన బలహీనతను ప్రచురపరచుకోడానికంటూ తన జీవితంలో ఆశ్చర్యం కలిగించే సంఘటనలు అపొస్తులుల కార్యముల్లోగాని యింకా పౌలు వ్రాసిన యితర పత్రికల్లో గాని యిలాంటి కొన్ని సందర్భాలు మనం చూస్తాం. అదీ కూడ ఎలా అంటే పౌలు తన మీదకు వచ్చే విమర్శలను ప్రశ్నలను తిప్పికొట్టడానికి ప్రయత్నించినందువల్ల మన గ్రహింపుకు వస్తున్నవి. పాపం ఈ అభాగ్యుని పాట్లు చూస్తుంటే మనకెంతో జాలికలుగుతుంది. అతను ఒక కష్టంనుండి మరో కష్టాన్ని ఎదుర్కొంటు సేవలో కొనసాగిన వ్యక్తి అతడు.

క్రైస్తవ విశ్వాస జీవితంలో నేను బాగా లోతుల్లోకి వెళ్ళాను అంటున్న పౌలు మనల్నెంతో ముగ్దుల్ని చేస్తున్నాడు. 11:23లో మరి ఎక్కువగా మరి ఎక్కువగా అంటూ రెండు పర్యాయాలు వాడబడింది (పెరిస్సోటరోస్ *perissoteros*), ఈ మాటతో పాటు లెక్కలేనన్ని మార్లు అనేమాట (హైపర్ బలంటోస్ *hyperballontos;* NEB) యింకా ఖచ్చితంగా అనేక మార్లు అని. అతని జీవితంలో ఒక విభాగంలో అతనికి సాటి ఎవరూ లేరు, అంటే అతను కష్టపడి పని చేసిన విధానంలో (పోల్చు 6:5; 1 థెస్సలొనీకయులు 2:9), అనేక సార్లు చెరగొనబడినాడు (పోల్చు 6:5; అపొస్తులుల కార్యములు 16:23), కొట్టబడినాడు (పోల్చు 6:5) దాదాపు మరణిస్తాడా అన్న స్థితి వరకు (పోల్చు 1:8–11). ఇలాంటి పరిస్థితుల్లో నిస్సహాయుడైన అతనిపై మనకెంత జాలి కరుణలు కలుగుతాయో. అనేక హింసలు ఎదుర్కొంటు మరణపు అంచులవరకు వెళ్ళిన పౌలుకు దేవునినుండి ఆ సమయంలో అద్భుతంగా సహాయం లభించిందా అన్న సూచన కూడ లేదు పాపం. ఈ ఘోరమైన పరిస్థితులలో దేవుని శక్తి అతన్ని ఆదుకోవడం ఎవరూ చూచినట్లు లేదు.

పౌలు యొక్క నిస్సహాయస్థితిని మనం చూస్తే ఎంతో ఆశ్చర్యం కల్గుతుంది. అతని శరీరంలో అతను పొందిన గాయాలు ఇంకా అతని జీవితంలో విషాదకరమైన క్షణాలు ఎదుర్కోవడం చూస్తే, అపరిమితమైన బాధ మనకు కల్గుతుంది. పౌలు తన పరిచర్యలో ఎదుర్కొన్న కష్టాల నష్టాల జాబితా చూస్తుంటే మనకేమనిపిస్తుందంటే అతనికి సేవ చేయడం

ద్వారా ఆరోగ్యం శాంతి సౌభాగ్యాలు చేకూరవలసిందానికి బదులుగా అతనికి భరించరాని శ్రమలు కష్టాలు ఎదురయ్యాయి అన్న బాధతో మన కడుపు తరుక్కు పోతుంది. శరీర సంబంధమైన మహా శిక్ష, హింసలు గురించి 11:24, 25లో వివరించబడింది. యూదుల ఆచారాన్నిబట్టి "39 కొరడా దెబ్బలు" ఒకసారి కాదు ఐదుసార్లు కొరడా దెబ్బలు తిన్నాడు. పౌలు అది అతన్నెంతగా కించపరచిందో బాధపరచి కృంగ దీసిందోకదా? కొరడాలతో కొట్ట బడ్డాడు (పోల్చు అపొస్తలుల కార్యములు 16:37; 22:25, 29) కొరడాలతో కొట్టడమనేది రోమావారి శిక్షావిధానం; రాళ్ళతో కొట్టబడడం (పోల్చు అపొస్తలుల కార్యములు 14:19) అనేది అల్లరి మూకలు చేసే పని. పౌలు ఎక్కడికి వెళ్ళినా అతనిపై పెద్ద దుమారం లేచేది. చివరకు అది అతనిపై గొప్ప హింసకు దారి తీసేది. అధికారులు అతన్ని కొట్టి హింసించి కించపరచేవారు, అల్లరి మూకల భారిన పడేవాడు. గలతీయులకు 6:17లో "యేసు యొక్క ముద్రలు" నా శరీరమందు ధరించియున్నాను అని పౌలు వ్రాస్తున్నాడు.

ఈ హింసలకు తోడు యింకా ఎన్నో ప్రాణాంతకమైన ఆపదలు అతన్ని పొంచియున్నాయి. 11:26లో "ఆపదలు" అనే మాట తరచుగా వాడబడడం ద్వారా యింకా ఎన్ని శరీరక హింసలు పొంచి యున్నాయో ఊహించవచ్చు, ఇక్కడ ప్రయాణాల గురించి ఆలోచిస్తే ఆ దినాల్లో ప్రయాణికులు ప్రకృతి వలన కలిగే అపాయాలు ఎదుర్కొనేవారు, "నదులవల్ల," "సముద్రాల ద్వారా" మరియు దారి దొంగలు ఇక ప్రాణాలమీద ముప్పు వాటిల్లే అనేక భయంకర పరిణామాలు ఎదుర్కొనేవారు.

కొన్ని కష్టాలు ఎలా వుంటాయంటే నిశ్చయమైన వేతనం కాని, అది క్రమంగా రావడం గాని జరగదు. శారీరకంగా నిస్సహాయత నిరుద్యోగ సమస్య యిలాంటివి, పౌలు తన వృత్తిని అప్రధానంగా ఎంచాడు. ఎంతసేపూ ఇతరులనుండి అప్పుడప్పుడు వచ్చే కానుకల మీద ఆధారపడ్డాడు, అందువల్ల ఆకలితో దప్పికతో అలమటించి పోయాడు. ఎముకలను కొరికి వేసే చలి బాధలను ఎదుర్కొన్నాడు (11:27). అతడు స్వయంగా తీవ్రమైన అనిశ్చతలను స్వీకరించాడు, ఎందుచేతనంటే తనకు దేవుడే సమస్తం చేకూర్చుతాడని స్పష్టంగా నమ్మినాడు. కాబట్టి, సేవ అనేది త్యాగంతో కూడుకొనియున్న విషయం. బహు తగ్గింపు సామాన్యమైన జీవితం. దేవుని అధీనంలో జీవించాలనేదే పౌలు విధానం. అతను "ఎలాంటి పరిస్థితిలో" ఉండడానికైనా సిద్ధంగావున్నాడు. ఆకలిగొని యుండుటకు కడుపు నిండియుండుటకు అన్ని సమృద్ధిగా కలిగియుండుటకు "లేమితో బాధపడుటకు" (ఫిలిప్పీయులకు 4:12). గతంలో 2 కొరింథీయులకు 6:10లో ఏమన్నాడంటే, "దుఃఖపడినవారమైనట్లుండియు ఎల్లప్పుడు సంతోషించువారము; దరిద్రులమైనట్లుండియు అనేకులకు ఐశ్వర్యము కలిగించువారము; ఏమియు లేనివారమైనట్లుండియు సమస్తమును కలిగినవారము!" సేవ అనేది వ్యక్తిగత ఆర్థిక వనరులను రిస్కులో పెట్టడం. ఆ ధనం ఎంతో దాన్ని మనం కొలవలేము.

బాగా అవసరాలు తీర్చుకునే వినియోగధారుల పంథాగల సంఘానికి పౌలు విషయమై ఎలాంటి పట్టింపు లేనేలేదు. అతను అవలంభించే క్రైస్తవ్యం అతన్ని అనేక శ్రమలు ఇక్కట్లకు గురి చేసింది. ఒకవేళ ఎవరైనా అనేక లాభాలు చేకూర్చే మతాన్ని వెదికేవాళ్ళు గనుక ఉన్నట్లయితే యిలాంటి మతం ద్వారా మత ఆకర్షితులు అవడం మాత్రం జరగదు, కాలేరు కూడ.

# అన్ని సంఘాలపట్ల ఆసక్తి
## (11:28)

ఏదో కేవలం దెబ్బలు తినడం అల్లరి మూకల ద్వారా హింసను ఎదుర్కోవడం మాత్రమే కాదు. మరో తీవ్రమైన బాధ కూడా ఉంది: "ఇవియును గాక సంఘములన్నిటిని గూర్చిన చింతయు కలదు. ఈ భారము దినదినమును నాకు కలుగుచున్నది" (11:28). ఒక గొప్ప సేవ అనేది ఎలాంటి బాదర బంధీ లేకుండ సవ్యంగా సాగిపోవాలని మాత్రం తలంచ కూడదు. తన పరిచర్య మనశ్శాంతి సమాధానాలు చేకూర్చాలని పౌలు కోరలేదు. ప్రతి రోజు "వత్తిడులున్నాయి" (ఎపిస్టాసిస్ *epistasis*). ఈ మాటకు అర్థం "పై విచారణ చేయు భారం." పరిచర్య అనేది నిద్రలేని రాత్రులు గడిపేదిగావుంది (11:27; పోల్చు "నిద్రలేమితనం," 6:5). క్రైస్తవ సేవా పరిచర్యలో నిమగ్నమైన ఏ వ్యక్తి కూడ సువార్త ప్రకటించి సంఘ స్థాపనలో సహకరించి చేతులు దులిపేసుకుని వెళ్ళలేదు!

పౌలు సేవను గనుక మనం గమనించినట్లయితే "అన్ని సంఘాల పట్ల ఎంతో శ్రద్ధ ఉన్నది." ఆ విధంగా శ్రమపడినందువల్ల మధ్యధరా ప్రపంచంలో, మెడిట్ రియన్ లోకంలో అనేక సంఘాలు స్థాపించడం జరిగింది. అతని పత్రికలు, తరుచుగా వారిని దర్శించడానికి చేసిన ప్రయాణాలు గమనించినట్లయితే, వారి జీవితాల్లో పౌలు ఎంత చోటు చేసికున్నాడో అర్థమవుతుంది. ఒక సంఘం విచ్ఛిన్నమైనదంటే అతనెంతో రోదించాడు. వారిలో కొందరు సువార్తను విడిచిపెట్టినందుకు అతనెంతో కలత చెందాడు, కన్నీరు కార్చాడు (గలతీయులకు 1:6). వారిని ఎప్పటికప్పుడు సంప్రదించడం కొనసాగించాడు, ఆయా సమయాల్లో సంఘాల్లో తలెత్తే సమస్యలకు ఎంతగానో స్పంధించాడు. సరిచేయడానికి ప్రయత్నించాడు. ఏదైనా నూతన సంఘ స్థాపన ప్రారంభమైనదంటే అది అతను లేకుండ జరుగలేదు. ఆదినుండి అంతము వరకు పౌలు అక్కడవున్నాడు, నూతనంగా వివాహమైన తన కమార్తె కాపురం ఎలా వుంటుందోనన్న ఉత్కంఠంతో తండ్రి కుమార్తె దగ్గరే కనిపెట్టుకొని వున్నట్టు పౌలు సంఘాలను విడువక అంటిపెట్టుకొనివున్నాడు (11:2). బాధ్యతగల తల్లిదండ్రులవలె తమ పిల్లలపట్ల ప్రేమ మమకారాలతో వారిని జాగ్రత్తగా గమనించుకునేవారిగా (12:14) ఉన్నాడు. పౌలుకు "సంఘాలన్నిటి పట్లవున్న బాధ్యత" ఎంత ఉందంటే, అతను గాక మరొకరైతే ఎప్పుడో సంఘాలను అనాధులుగా విడిచి పెట్టివుండేవారు.

ఏదో అంతింత మాత్రమైన క్రైస్తవ విశ్వాసాన్ని కనబరుస్తూ జీవించే వారు "సంఘాలన్నిటిపట్ల బాధ్యతతో" నిలిచియుండేవారు కారు. మనలోని అలజడిని ఆందోళనలను తొలగించే మతమే మనకు కావాలిగానీ వాటిని కలిగించేది కాదు! మనకు నిశ్చింత నెమ్మది అనుగ్రహించే మతమే మనకు కావాలిగాని నిద్రలేని రాత్రులను కలిగించే మతం కాదు. తరుచుగా మనం చేసేదేమంటే ఎలాంటి సమస్యలు మనకు రాకుండ చేసే సంఘాన్నే మన తల్లి సంఘంగా ఎంపిక చేసుకుంటానికి మనం కోరుకొంటాం. మనకు లోతైన చింతను కలిగించే సమస్యలనుండి మనం తప్పించుకోలేం అని పౌలు ఎరిగి ఉన్నాడు. సంఘ సమస్యలపట్ల అక్కర కలిగియుండుటమే ఒక మంచి క్రైస్తవుని చిహ్నామని 11:28లో పౌలు వ్రాసిన ప్రతిపాధన సూచిస్తుంది.

మనం మన సంఘ జీవితంలో ప్రవేశించినప్పుడు "మంచి విజయవంతుని" మనం

చూడాలని పోటీలు పడతాం. కొందరైతే ఒక సంఘంనుండి మరో సంఘానికి దూకుతుంటారు. అంటే సమస్యనుండి తప్పించుకోవాలని ఏ సంఘములో సమస్యలు లేవో ఆ సంఘములో చేరాలని వారి ఉద్దేశము. నాకు తెలిసిన సంఘాల్లో, సంఘం అంతరంగికంగా బహు ఖఠోర సమస్యల్లో చిక్కుకొని ఉన్నప్పుడు, సభ్యులు సంఘంతో శ్రమపడుతు ఉన్నారు కాని సంఘాన్ని వదిలిపెట్టలేదు. సమస్యలు సరిచేసుకోడానికి ప్రయత్నించారు, అలాగే కొందరు క్రైస్తవులు "అన్ని సంఘాలపట్ల శ్రద్ధ" కలిగి సమస్యలు ఉన్నా సరే నిలిచి సంఘీభావంతో పనిచేస్తారు.

## ఎంతో కృంగదీసే సంఘటన సందర్భం (11:32, 33)

పౌలు జీవితంలో అతన్ని కృంగదీసిన ఒక సంఘటన ప్రత్యేకంగా కనిపిస్తుంది. దమస్కు పట్టణములో కావలి వాళ్ళనుండి తప్పించుకోడానికి ఒక బుట్టలో కిటికిగుండా బైటగోడనుండి దింపబడినాడు. ఈ విషయం అంత ఎక్కువగా ప్రస్తావించబడలేదు. ఎందుకంటే, దాంట్లో అంత భౌతిక హింసలేదు. పౌలు చూడ్డానికి చాల అసహ్యంగావుండే వింతైన వ్యక్తి, బుట్ట ద్వారా బయట పడ్డం అంతపెద్ద పని. చిన్న బుట్టలో కూర్చుని తప్పించుకోవడం చూసే వాళ్ళకు ఎగతాళిగా అనిపించవచ్చు. అప్పటి క్రైస్తవులు కూడ వారి నాయకుడు ఆ విధంగా తప్పించుకోవడం గురించి మాట్లాడడానికి అంతగా యిష్టపడి ఉండకపోవచ్చు, అంతేగాక పౌలుకున్న వ్యతిరేకులు ఈ సంఘటనను కొంత ఎగతాళిగా మాట్లాడడం పౌలును ఒక బలహీనుడిగా గోలచేయడం కూడ సంఘానికెంతో కష్టం కలిగించి యుండేది.

పూర్వకాలపు ప్రపంచంలో, మిలటరీలో ఒక మంచి బహుమానం, ఒక మెడల్ ఎవరికిచ్చేవారంటే ఎవరైతే ఎదురుగా వున్న శత్రు సైన్యాన్ని సైతం లెక్క చేయకుండ ధైర్యంతో గోడపైకి ఎక్కేవారికి యివ్వ బడేది. ఇక్కడ పౌలు దీనికి పూర్తి విభిన్నంగా ఉన్నాడు: ఇక్కడ అతను మొదట గోడను దిగాడు. అతనికి తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించగల శక్తి లేదు, మరియు అతని ప్రసంగం కూడ వ్యక్తుల్ని యిట్టె ఆకర్షించి మంత్రముగ్ధుల్ని చేసే శక్తివంతమైంది కూడా కాదు. తనను కృంగదీసి కించపరచిన ఈ సంఘటనను పౌలు చెప్పడానికి ఎన్నడూ తెగించలేదు. నిజానికి, కృంగదీయబడిన, కించపరచబడిన వారెవరైనా దేవుని శక్తిని తమ పరిచర్యలో కనబరచలేరని వారు తలంచారు.

"అవివేకమును ఉపయోగిస్తూ" మరియు ప్రత్యర్థుల మీద అతిశయానికి అతిశయాన్ని విసరుతూ (11:16-22) పౌలు తన పరిచర్య పక్షమున వాధించుటకు ఆరంభించాడు (11:16-33). బహుశ వాళ్ళకు వారు సాధించిన విజయ పట్టిక ఉన్నట్టు మనం ఊహించవచ్చు. యిక్కడ 11:23-33లో పౌలు ఏమంటున్నాడంటే, వారేదో సాధించిన దానికి అంతగా అతిశయించడం ఏమంత మంచిది కాదు. ఇక్కడ కొన్ని అపజయాలను, కష్టమైన సందర్భాలను గురించి ప్రస్తావించుచున్నాడు. ఏ బలహీనత విషయంలో తాను ఎగతాళి చేయబడినాడో వాటి విషయంలోనే అతిశయించడానికి పూనుకున్నాడు. "ఎవడైనను బలహీనుడాయెనా? నేనును బలహీనుడను కానా?" అతిశయపడవలసి యుంటే నేను నా బలహీనత విషయమై అతిశయపడుదును (11:29, 30). తన పరిచర్యను సమర్థించుకోడానికి యిక్కడ పౌలు లోక విధానమైన విజయాలను ఆధారం చేసుకోవడం లేదు, పౌలు యొక్క పరిచర్య లక్షణాలు ఏవంటే కష్టించి పనిచేయడం; తరుచుగా జాగరణలు, చివరకు తన శక్తికి మించిన ప్రత్యర్థుల సవాలులు.

అతని జవాబు పది మందిలో పేరు తెచ్చుకున్నానని కాదు, తెచ్చుకోవాలనీ కాదు. పౌలు ఉద్దేశం మన పరిచర్యను మంచిగా ఎంపిక చేయడానికి వేరే కారణాల జాబిత ఉన్నది. కొన్నిసార్లు మన వార్షిక నివేదికలో మన అపజయాలను గురించిన జాబితా చేర్చం. తన పరిచర్య నివేదికలో పౌలు సాధించిన మంచి కార్యాలనే చూడ ఇష్టపడే సంఘాన్ని మనం దృష్టిలో ఉంచుకుందాం. ఒక సగటు సంఘం తన సంఘ పరిచర్యలో అన్నీ విజయాలే కావాలని కోరుకుంటుంది. మరి పౌలు అందిస్తున్న నివేదికను మనం గమనించినట్లయితే, విజయాల గెలుపు పొందిన పట్టిక మనకు అందలేదే అని విచారిస్తాం. పౌలు ఉద్దేశాన్ని బట్టి చూస్తే విజయవంతమైన పరిచర్యలు అనబడేవి వాస్తవానికి విజయవంతమైనవి కావు.

## బలహీనతలో బలం

పౌలు సేవలో అతడెదుర్కొన్న మానసిక శారీరక హింసలను మనం గ్రహించినట్లయితే ఈ బలహీనమైన "మంటి ఘటం" ఈ శ్రమలకు ఎలా నిలిచాడు, ఎలా తట్టుకోగల్గినాడు అని ఆశ్చర్యపోతాం. సరైన వైద్య సహాయ లేమికి, ఎండవేడిమి ప్రజానికం యొక్క రౌద్రానికి, సమయానికి తరచుగా ఆహారంలేని బహుక్లిష్టమైన పరిస్థితుల్లో వాతావరణాల్లో తరుచుగా చేసే ప్రయాణాలు ఇలాంటి పరిస్థితులు చూస్తే ఒక బలాఢ్యుడైన ఆటగాడుసైతం తట్టుకోలేనివి అని భావించవచ్చు. "అనేక మార్లు" మృత్యు కోరల్లో చిక్కుకున్నాడు అన్న సంగతి చూస్తే ఒకవేళ దుర్భరస్థితిని అంగవైకల్యాన్ని కలిగించక పోయినా అతని దేహంపై అనేక గాయాలు, మచ్చలు నిలిచిపోయి యుండవచ్చు. పౌలుకున్న "బలహీనతల" పట్టిక మనం చూచినట్లయితే అతనికి ఇవన్నీ తట్టుకోడానికి ఎంత శక్తి ఉన్నదోనని మనకు ఆశ్చర్యం కల్గుతుంది. శారీరక మానసిక వత్తిడులు పౌలుపైకి వచ్చినా అతడు అలసిపోలేదు. కాని దేవునినుండి ఆ సమయంలో కావలసిన శక్తి సమయాలు తనకు తప్పకా సిద్ధంగా ఉన్నాయి అన్నట్లున్నాడు. తన శక్తి సామర్థ్యాలను ధారపోస్తున్నప్పుడు తిరిగి దేవునినుండి మరలా అవి పౌలుకు సమకూడుతునే ఉన్నాయి.

## ముగింపు

మన పరిచర్యలో శక్తి సామర్థ్యాలను మనం పొందలేకపోతున్నామంటే కారణం మన "కాఫీ హోటల్" విధానమైన మత విధానం మరియు ఏదో బీదసారాల వినియోగధారుల విధానంలో మనం మన సంఘాన్ని ఉజ్జీవింప చేయాలంటూ మనం ప్రయత్నించడమే. మనం కొరింథీ సంఘంవలె మనం సాధించిన కార్యాలనే ఎంచుకుంటున్నాగాని సుఖమయ జీవితానికి వెనుక ఎన్ని శ్రమలు త్యాగాలు చేయవలసివుందో గ్రహించ లేని స్థితి మనలో కనబడుతుంది, సుఖ సంతోషాలలో జీవించే జీవితాన్ని పౌలు మనకందించడం లేదు. ఒక శక్తివంతమైన ఫలవంతమైన పరిచర్య ఏదో ఒక పగడ్బందీగా చేసే కార్యక్రమాల ద్వారా కాదుగాని అసలు క్రీస్తు పరిచర్య కోసం మనం మనలను ఎంత ఖర్చు చేసుకుంటున్నాం, ఎంత శ్రమ పడుతున్నామనేదే ముఖ్యం. మనమెప్పుడైతే "బలహీనులమో అప్పుడే బలవంతులము" ఒక క్రైవుని చిహ్నంమేమంటే దైవ శక్తిని విడుదల చేయడానికి అతనిలోని బలహీనతే.